ఉపాధి పనులొస్తున్నాయ్..



- 2026-27 ఆర్థిక సంవత్సరం పనుల గుర్తింపు
- త్వరలో గ్రామ సభల నిర్వహణ.. వచ్చే నెలలోగా పూర్తి
- ఉపాధి పనుల గుర్తింపులో స్థానిక అవసరాలకు పెద్దపీట
- ఇందిరమ్మ ఇంటికి ఉపాధి హామీ అనుసంధానం
- ఒక్కో లబ్ధిదారుడికి రూ.30,700 ఆదాయం

హనుమకొండ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి కల్పించేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కసరత్తు చేస్తోంది. గ్రామాల్లో వలసలు నివారించడంతో పాటు వారికి పని కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం తీసుకువచ్చింది. దీని ద్వారా గ్రామాల్లోని కూలీలు వలస వెళ్లకుండా నియంత్రిస్తూ ఊళ్లోనే ఉపాధి కల్పించడానికి పనులు చేపడతారు. 2006లో ఈ పథకాన్ని ప్రారంభించగా ఇందులో ఎక్కువ మంది ప్రస్తుతం స్వగ్రామంలోనే ఉపాధి పొందుతున్నారు. ఉపాధి పనుల్లో ముఖ్యంగా మహిళలు, యువతీ యువకులు ఎక్కువగా పాల్గొంటున్నారు.

గ్రామ సభలు

ఉపాధిహామీ పథకానికి సంబంధించి 2026-27 ఆర్థిక సంవత్సరంలో చేపట్టే పనుల గుర్తింపు కోసం గ్రామసభలను నిర్వహించనున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం వచ్చే ఏడాది మార్చితో ముగియనున్న నేపథ్యంలో 2026-27లో చేపట్టే పనులను ఇప్పటి నుంచే గుర్తించనున్నారు. జిల్లాలోని 210 గ్రామ పంచాయతీల్లో వచ్చే నెలాఖరులోగా గ్రామసభలు పూర్తి చేసి అక్టోబర్‌లో మండలాల వారీగా ప్రణాళికలు తయారు చేసి జిల్లా ఉన్నతాధికారులకు పంపిస్తారు. వాటిని క్రోడీకరించి రాష్ట్రస్థాయిలో ఆమోదానికి ప్రతిపాదిస్తారు. వాస్తవానికి అక్టోబర్ 2 నుంచి వీటిని నిర్వహించాల్సి ఉంది. కానీ స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలుతో వాయిదా పడింది. ప్రస్తుతం ఎన్నికల నియమావళి లేనందువల్ల పనులు గుర్తించేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సూచనల మేరకు ఉపాధి హామీ పథకం అమలు కోసం ఏపీవోలు కార్యాచరణ రూపొందిస్తున్నారు. వచ్చే వారం నుంచి గ్రామ సభలను నిర్వహించి నవంబర్‌లో పూర్తి చేయనున్నారు. ఏపీవోలు, సాంకేతిక, క్షేత్ర సహాయకులు గ్రామాల్లో పనులు గుర్తించే పనిలో నిమగ్నం కానున్నారు.

స్థానిక అవసరాలకు పెద్దపీట

ఉపాధి హామీ పథకంలో ఈసారి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు అవకాశం కల్పించారు. కూలీలను ఇందుకోసం వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భారీ వర్షాలకు పంట చేన్లలో గండ్లు పడ్డాయి. వాటి మరమ్మతులతో పాటు జల సంరక్షణకు ఇంకుడుగుంతలు, కాల్వల పనులు, కందకాల తవ్వకాల వంటి పనులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. వన మహోత్సవంలో మొక్కలు నాటడం, నర్సరీలు, పండ్ల తోటల పెంపకం, పంట కల్లాల నిర్మాణం, పశువులు, జీవాల షెడ్లు వంటి పనులను ఎంపిక చేయనున్నారు. పథకంలో 58 రకాల పనుల్లో ఆయా గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యం కల్పిస్తారు.

వంద రోజుల పని

పథకంలో భాగస్వాములైన కూలీలందరికీ ఆర్థిక సంవత్సరంలో వంద రోజుల పని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇందులో భాగంగా ముందుగా గ్రామాలకు అవసరమైన పనులు గుర్తించడంతో పాటు ప్రజల అంగీకారం తప్పనిసరి కావడంతో గ్రామసభలు నిర్వహిస్తారు. ఇందులో పనులకయ్యే ఖర్చు వివరాలు తయారు చేసి తీర్మానాలను ఉపాధి హామీ వెబ్‌సైట్‌లో పొందుపరిచి ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.

10.40 లక్షల జాబ్ కార్డులు

ఉమ్మడి జిల్లాలో మొత్తం 75 మండలాలు, 1708 గ్రామ పంచాయతీలు ఉండగా వీటి పరిధిలో మొత్తం జాబ్‌కార్డులు 10,40,886 ఉన్నాయి. కూలీలు 20,62,314 మంది ఉన్నారు. క్రియాశీల జాబ్ కార్డులు 6,59,850 ఉండగా, క్రియాశీల కూలీలు 12,39,066 ఉన్నారు. కొత్త జాబ్ కార్డులు జారీ చేయనున్న నేపథ్యంలో వచ్చే కూలీల సంఖ్య కూడా పెరగనున్నట్లు తెలుస్తోంది.

ఈజీఎస్‌తో ఇందిరమ్మ ఇల్లు లింకు

ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఉపాధి హామీని ప్రభుత్వం అనుసంధానం చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసింది. పేదలకు గృహ నిర్మాణానికి తోడుగా నిలబడంతో పాటు గ్రామీణ నిరుద్యోగులకు కనీసం 100 రోజుల పని దినాలు కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 39,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఈ లబ్ధిదారుల్లో 36,000 మందికి ఉపాధి హామీ జాబ్ కార్డులు ఉన్నాయి. మిగిలిన 3 వేల మంది జాబ్‌కార్డులు లేనివారు దరఖాస్తు చేసుకుంటే వెంటనే ఆమోదించేలా చర్యలు తీసుకుంటున్నారు. కొత్తగా పెళ్లయిన మహిళకు ఇల్లు మంజూరైతే అప్పటికప్పుడు ఎంపీడీవో ద్వారా జాబ్ కార్డు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాగా, ఒక్కో ఇందిరమ్మ ఇంటికి ఉపాధి హామీ పథకం కింద రూ.27వేలు, స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్‌బీఎం) కింద రూ.12 వేలు అందనున్నాయి. అయితే ప్రతీ ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఉపాధి కింద పని దినాలను కేటాయించనున్నారు. ప్రస్తుతం ఉపాధి కూలీలకు రోజుకు రూ.307 వేతనం లభిస్తుంది. ఈ లెక్కన 100 రోజుల పాటు పని చేయడం ద్వారా ఒక్కో కూలీకి రూ.30,700 వరకు ప్రత్యక్ష ఆర్థిక ప్రయోజనం చేకూరనుంది. వీటితో పాటు ఎస్‌జీఎంలో మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు ఇతర పారిశుధ్య పనులకు రూ.12 వేలు ఇవ్వనున్నారు. అంతేకాకుండా ఒక్కో ఇంటికి 'పీఎం ఆవాస్ యోజన' కింద రూ.72 వేలు ఇస్తుండగా ఇప్పుడు ఉపాధి హామీ, స్వచ్ఛ భారత్ నిధులు అందించనుండడంతో లబ్ధిదారులకు అదనపు ప్రయోజనం చేకూరనుంది. ఉపాధి హామీ పథకాన్ని ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని అనుసంధానించిన నేపథ్యంలో 2026-27 ఆర్థిక సంవత్సరంలో రూపొందించిన పనుల ప్రణాళికలను ప్రధానంగా దీనిని దృష్టిలో పెట్టుకొని రూపొందిస్తారు. దీనితో ఉపాధి ప్రణాళికలు కొత్త రూపును సంతరించుకోనున్నాయి.

రేపు ఎంబీఏ, ఎంసీఏ సీట్లకు స్పాట్ అడ్మిషన్లు

కేయూ క్యాంపస్ అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కాకతీయ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లర్నింగ్ (కేయూఎస్ఎల్)లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు కల్పిస్తున్నట్లు ఎస్డీఎల్‌సీఈ డైరెక్టర్, కేయూఎస్ఎల్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.సురేశ్‌లాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి కల్గిన అభ్యర్థులు స్పాట్ అడ్మిషన్ల కోసం అక్టోబరు 21వ తేదీన ఎస్డీఎల్‌సీఈలో సంప్రదించాలని కోరారు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో సీటు రాని అభ్యర్థులు అడ్మిషన్లు పొందవచ్చునని తెలిపారు. ఖాళీ సీట్ల వివరాలు కేయూ ఎస్ఎల్ నోటీసు బోర్డుపై అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇతర వివరాలకు tgicet.nic.inలో చూడాలని సూచించారు. అడ్మిషన్లు టీజీఐసెట్-2025 మార్గదర్శకాలకు అనుగుణంగా కల్పిస్తామని పేర్కొన్నారు.





సీజేఐపై దాడి చేస్తే చర్యలేవి?


సమావేశంలో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

- ఇంకా కేసు ఎందుకు నమోదు చేయలేదు..?
- గవాయ్‌పై దాడికి నిరసనగా హైదరాబాద్‌లో ఆత్మగౌరవ ర్యాలీ
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

హసన్‌పర్తి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): చీఫ్ జస్టిస్ బీఆర్.గవాయ్‌పై దాడి జరిగిన వ్యక్తిపై కేసు ఎందుకు నమోదు చేయలేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట కేఎల్ఎన్ ఫంక్షన్ హాలులో ఆదివారం ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్‌మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంద కృష్ణమాదిగ హాజరై మాట్లాడారు. దేశ రాజధానిలో అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీం కోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్.గవాయ్‌పై దాడి జరిగితే ఇంకా కేసులు ఎందుకు నమోదు చేయడం లేదన్నారు. ఎన్నో కేసులు సుమోటాగా స్వీకరిస్తున్న పోలీసు, న్యాయవ్యవస్థకు చీఫ్ జస్టిస్‌పై జరిగిన దాడి కనిపించడం లేదా అని దుయ్యబట్టారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికి రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందన్నారు. ఈ దాడి జరిగి 12 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు కేసు నమోదు చేయకపోవడం దారుణమన్నారు. జస్టిస్ గవాయ్ స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జి ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిర్లక్ష్యం చేసి ఉండేవారా? అని ప్రశ్నించారు. తక్షణమే దాడి ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలన్నారు. అలాగే ఈ ఘటనపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించి దీని వెనక ఉన్న శక్తులను గుర్తించాలన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడి విషయంలో న్యాయాన్ని కోరుతూ నవంబరు 1న లక్షలాది మందితో చలో హైద రాబాద్ పేరుతో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తామన్నారు.

ఈ సమావేశంలో ఎంఎస్‌పీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజన్ వెంకటస్వామిమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్‌మాదిగ, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ పొలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతిమాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంద రాజుమాదిగ, మాదిగ మహిళా జాతీయ నాయకురాలు లత మాదిగ, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల నేత డాక్టర్ పుల్ల శ్రీనివాస్‌మాదిగ, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు వెంకటరత్నంమాదిగ, ఎంఎస్పీ జాతీయ నేత మంద కుమార్ మాదిగ, ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు పుట్ట రవిమాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి కోర్ కమిటీ చైర్మన్ గోపాల్‌రావు పాల్గొన్నారు.







కేడల అన్వికి నాట్య మయూరి అవార్డు


అవార్డుతో కేడల అన్వి

శంభునిపేట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): చిన్నతనంలోనే కాలికి గజ్జె కట్టింది. కూచిపూడి నృత్యంపై మక్కువ పెంచుకొని ప్రతిభను చాటింది. వరంగల్ రంగశాయిపేటకు చెందిన కేడల అన్వి నాట్య మయూరి అవార్డును సొంతం చేసుకుంది. ఆల్ ఇండియా డ్యాన్స్ అండ్ మ్యూజిక్ ఫెస్టివల్‌లో తన సత్తా చూపింది. నృత్యాలయ నాటక కళా సొసైటీ, సిరి ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన నృత్య ప్రదర్శన పోటీల్లో అన్వి కూచిపూడి నృత్యంలో ప్రతిభ కనబరిచింది. అన్వి ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు నాట్యమయూరి అవార్డుతో సత్కరించారు. గురువు ఎ.శివకుమార్, తల్లిదండ్రులు కేడల అశ్విన్, డాక్టర్ అనూషలతో కలిసి అవార్డును అందుకుంది. ఖిలా వరంగల్ పీఏసీఎస్ చైర్మన్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మజనార్దన్‌ల మనుమరాలైన అన్వికి అవార్డు రావడం పట్ల మున్నూరు కాపు సంఘం, ఉద్యోగుల సంఘం నాయకులు, ఇతర ప్రముఖులు అన్విని అభినందించారు.

పరామర్శ

వరంగల్‌సిటీ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): నగరంలోని 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ శనివారం బీసీ బంద్‌లో పాల్గొన్న సమయంలో అస్వస్థత చెందిన విషయం తెలిసిందే.. ఈ సందర్భంగా ఆదివారం ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు తదితరులు నరేందర్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. కాగా, ఎప్పుడూ ఉప్పు, నిప్పులా ఉండే బస్వరాజు సారయ్య, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు నరేందర్ ఇంట్లో మాత్రం పక్క పక్కనే కూర్చుని కాఫీ తాగుతూ కబుర్లు చెప్పుకోవడం గమనార్హం. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై చర్చించుకున్నట్లు తెలిసింది.



నరేందర్‌ను పరామర్శిస్తున్న సారయ్య, ప్రదీప్‌రావు తదితరులు

శివనగర్‌లో గ్యార్మీ షరీఫ్ వేడుకలు


ఖిలావరంగల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): శివనగర్ రైల్వేస్టేషన్ వద్ద గ్యార్మీ షరీఫ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం 35వ, డివిజన్ ఆటో అడ్డా వద్ద ఎమ్డీ షౌకత్ అలీ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్‌రాజ్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అన్నదానం చేపట్టారు. అనంతరం నవీన్‌రాజ్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రేణికుంట్ల శివకుమార్, శ్రీరాం రాజేష్, పడగాల సతీష్, మెరుగు అశోక్, 35వ డివిజన్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గడ్డం రవి, ముస్లిం పెద్దలు గుంశావలి, బాబుజాని, రాహిల్, ఎమ్డీ సలీం, బేర కిషన్ తదితరులు పాల్గొన్నారు.


శివనగర్‌లో అన్నదానం చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్‌రాజ్ తదితరులు









చెడుపై విజయమే నరకాసుర వధ

- మేయర్ గుండు సుధారాణి.. ●వైభవంగా వేడుక
- జనసంద్రమైన ఉర్సు గుట్ట కుడా ప్రాంగణం
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు, బాణసంచా విన్యాసాలు


ఉర్సు మైదానంలో బాణాసంచా వెలుగుల్లో దహనమవుతున్న నరకాసురుడు

కరీమాబాద్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకయే నరకాసుర సంహారమని అని మేయర్ గుండు సుధారాణి అన్నారు. ఆదివారం నగరంలోని ఉర్సు గుట్ట కుడా మైదానంలో నరకాసుర వధ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు వైభవంగా కొనసాగాయి. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానిక ముఖ్య అతిథులుగా మేయర్ గుండు సుదారాణి, భద్రకాళి ఆలయ ప్రధాన అర్చకుడు శేషు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. భారతదేశంలో ప్రతీ పండుగకు ఓ పురాణం ఉంటుందని, పండుగలకు తెలంగాణ ప్రాంతం ప్రత్యేకతను సంతరించుకుందని అన్నారు. పోరాట పటిమ గల దేవీ సత్యభామ స్త్రీలకు ఆదర్శమన్నారు. భద్రకాళి శేషు మాట్లాడుతూ.. మనలోని అవలక్షణాలను త్యజిస్తేనే లక్ష్యం సిద్ధిస్తుందని అన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా సనాతన ధర్మం పరిఢవిల్లుతుందని, సనాతన ధర్మాన్ని కాపాడటంలో ఎన్ని అవరోధాలు అడ్డు వచ్చిన తుదకు ధర్మానిదే విజయమని అన్నారు. ప్రతి ఒక్కరూ ధర్మమార్గాన్ని అనుసరించాలని అన్నారు. అప్పుడే లోకకల్యాణం జరుగుతుందన్నారు. అనంతరం మేయర్ గుండు సుధారాణి చేతుల మీదుగా రిమోట్‌తో నరకాసుర వధను ప్రారంభించారు. అంతకు ముందు వేడుకల్లో భాగంగా సాయంత్రం 6 గంటలకు శ్రీ కృష్ణ సత్యభామ వేషాధారణలో కళాకారులను ఊరేగింపుగా వేదికకు తీసుకొచ్చారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. వేలాదిగా తరలివచ్చిన ప్రజలతో ఉర్సు గుట్ట కుడా మైదానం కిక్కిరిసిపోయింది. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. నరకాసుర వధ ఘట్టం, ప్రత్యేక బాణాసంచా వెలుగులు ప్రజలను ఆకట్టుకున్నాయి. వేడుకల నిర్వహణకు సహకరించిన దాతలను ముఖ్య అతిథులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు పోషా పద్మస్వామి, భోగి సువర్ణ సురేష్, పల్లం పద్మ, నరకాసుర వధ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



తళుకులీనున్న దివ్వెల సవ్వడి

8

నేడు దీపాల పండుగ



































ప్రతీ ఒక్కరు సత్యమార్గంలో నడవాలి

వరంగల్ కల్చరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): వరంగల్ భద్రకాళి దేవస్థానం ఆధ్యాత్మిక శక్తికి ప్రతీకగా నిలుస్తుందని సంగారెడ్డి జిల్లా బర్దిపూర్‌లోని దత్తగిరి పీఠాధిపతులు అవధూత మహామండలేశ్వర్, సిద్ధేశ్వరానందగిరి మహరాజ్ అన్నారు. ఆదివారం వారు భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు, అధికారులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం పీఠాధిపతులు మాట్లాడుతూ.. భద్రకాళి అమ్మవారు సాక్షత్ శక్తి స్వరూపిని అని, ఆమె కృప లభిస్తే జీవితంలో ధైర్యం, జ్ఞానం, కరుణ కలుగుతాయని, సనాతన ధర్మం నిలిచే చోటే ఆధ్యాత్మిక వెలుగు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కూచన హరినాథ్, అర్చకులు నాగరాజు శర్మ తదితరులు పాల్గొన్నారు.


స్వామీజీలకు ప్రసాదం అందజేస్తున్న ఆలయ సిబ్బంది

16న విశ్వబ్రాహ్మణ వనభోజనాలు

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు


భద్రకాళి సన్నిధిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

వరంగల్ కల్చరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నవంబరు 16న నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మల కార్తీక మాస వన భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు పిలుపునిచ్చారు. ఆదివారం చారిత్రక భద్రకాళి అమ్మవారి సన్నిధిలో వన భోజనాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవంబరు 16న దూపకుంట రోడ్డులోని మై మాస్టర్ పాఠశాల వెనుక మామిడి తోటలో వనభోజనాల కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ కల్యాణమహోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశ్వబ్రహ్మణులు, విశ్వకర్మలు కుటుంబ సభ్యులతో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ పెందోట సురేష్‌కుమార్, వేపా సభ్యులు అలుగోజు కృష్ణమూర్తి, వీణవంక సదానందం, తూముగంటి హరినాథ్, బండ్లోజు నర్సింహాచారి, రామోజు నాగరాజు, పొడిశెట్టి విష్ణువర్ధన్, వలబోజు మోహన్‌రావు, కొక్కొండ రమేష్, రామోజు నాగసోమేశ్వరాచారి, మండలోజు జగన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి ముందుకురావాలి

కార్పొరేటర్ వెల్పుగొండ సువర్ణ-సురేష్


దాత రవీందర్‌ను సన్మానిస్తున్న కార్పొరేటర్, ఇతర నాయకులు

ఖిలావరంగల్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ఖిలావరంగల్ గ్రామ అభివృద్ధి కోసం పెద్దలు ముందుకు రావాలని కార్పొరేటర్ వెల్పుగొండ సువర్ణ-సురేష్ పిలుపునిచ్చారు. ఆదివారం ఖిలావరంగల్ తూర్పుకోట లోని పోచమ్మ, ఆంజనేయస్వామి దేవాలయాలకు దాత నలివేల జయ-రవీందర్ దంపతులు రూ.5.50 లక్షలతో నిర్మించిన రేకుల షెడ్డును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతలను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. జయ-రవిందర్ దంపతులు వారి తండ్రి నలివెల హన్మంతు, కుమార్తె సహజ జ్ఞాపకార్థం షెడ్డు నిర్మించడం అభినందనీయమని అన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని మరింత ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు సిరబోయిన ఎల్లయ్య, సిరబోయిన వాసుదేవ్, అంకతి వీరస్వామి, ముడిదే లింగమూర్తి, కాంగ్రెస్ నాయకులు, అఖిల పక్ష కమిటీ సభ్యులు కందిమల్ల మహేష్, బోయిని దూడయ్య, బెడిద వీరన్న, సంగరబోయిన చందర్, మేకల కుమారస్వామి, బొలుగొడ్డు శ్రీనివాస్, అల్లం కేశవరాజు, బిక్క కిషోర్ పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం

- మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- రంగశాయిపేటలో 'ప్రతి ఇంటికీ బాకీ కార్డు' కార్యక్రమం


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

శంభునిపేట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ విమర్శించారు. వరంగల్ 42వ డివిజన్ రంగశాయిపేట మహంకాళీ మైదానంలో తూర్పు బీఆర్‌ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఆదివారం ప్రతి ఇంటికీ కాంగ్రెస్ బాకీ కార్డు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసిందని, పథకాల పేరుతో వేల కోట్లు ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. అందుకే బాకీ కార్డు ద్వారా ప్రజలే ప్రభుత్వాన్ని ప్రశ్నించేలా చేస్తామని అన్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో అవినీతి, కాంట్రాక్టులు, కమీషన్‌లు పరాకాష్టకు చేరాయన్నారు.

తూర్పు ఎమ్మెల్యే మంత్రి కొండా సురేఖ నియోజకవర్గాన్ని పట్టించుకోవటం లేదని ఆరోపించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సభ అనంతరం 9వ బ్లాక్‌లో ఇంటింటికీ కాంగ్రెస్ బాకీ కార్డును పంపిణీ చేశారు. వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్‌ను కార్యకర్తలు గజమాలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, టి. రమేష్‌బాబు, కొంతం మోహన్, సోమ మనోహర్, పరికిపండ్ల ఈశ్వరయ్య, డాక్టర్ కుమారస్వామి, ఆవునూరి లక్ష్మీ, మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, మహిళా, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు..

42వ డివిజన్‌కు చెందిన వంద మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. నన్నపునేని నరేందర్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పూసల కిరణ్, బజ్జూరి నెలరాజు, విష్ణు, జూవాజీ సాగర్, శెంకెశి రవీందర్, గాదె కిరణ్, రాజేందర్, కొట్టె విజయ్, షేర్ల సతీష్, కళాధర్, ప్రణయ్, రంగు ప్రసాద్, చల్ల యాదగిరి, తంగెళ్లి సందీప్, ఆకుతోట రాజ్‌కుమార్, బజ్జూరి ప్రసాద్, బైరి విజయ్ కుమార్, తిరుపతి, తాళ్ళపల్లి సమ్మయ్య, ఇట్టబోయిన కుమార్ తదితరులు ఉన్నారు.

నేడు దీపావళి

రేపు గౌరీ కేదారీశ్వర వ్రతాలు

వరంగల్ కల్చరల్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): అజ్ఞానపు చీకట్లను పారద్రోలి జ్ఞాన జ్యోతులు వెలిగించే దేదీప్యమానమైన దివ్యకాంతుల పర్వదినం దీపావళి. ఈ వేడుకలను సోమవారం జిల్లా వ్యాప్తంగా అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. యేటా అశ్వయుజ మాసం కృష్ణపక్షం అమావాస్య రోజున దివ్వెల పండుగ జరుపుకోవడం ఆనవాయితీ. అమావాస్య తిథి సాయంత్రం సంధ్యావేళలో దీపాలు వెలిగించి ధనలక్ష్మి పూజలను ఆచరించుకుంటారు. ఈ రోజు భోగి స్నానాలు ఆచరించి సూర్యోదయానికి ముందే హారతులు పడుతారు. కొత్త అల్లుళ్లకు కట్న కానుకలు పెడతారు. సాయంత్రం ధనలక్ష్మి పూజలను నిర్వహిస్తారు. పండుగ సందర్భంగా మిఠాయి, నూతన వస్త్రాలు, బాణసంచా అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. వరంగల్ చౌరస్తా, స్టేషన్ రోడ్డు, బట్టల బజార్, జేపీఎన్‌రోడ్డు, పోచమ్మ మైదాన్, కాశిబుగ్గ, అండర్ బ్రిడ్జి ప్రాంతాల్లో పూల అమ్మకాలు ఊపందుకున్నాయి.

జిల్లావ్యాప్తంగా మంగళవారం రోజున కేదారీశ్వర వ్రతాలను నిర్వహించుకుంటారు. యేటా అశ్వయుజ మాసం అమావాస్య రోజున ఈ వ్రతాలను ఆచరించుకొని మరునాడు నోమును కదిలిస్తారు. నోములకు ఉపయోగించే బంతి పూలు, వ్రతం సామానులు, కిరాణం సామానుల అమ్మకాలతో చౌరస్తా ప్రాంతం కిటకిటలాడుతోంది.

భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు..

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని భద్రకాళి అమ్మవారి దేవాలయంలో సోమవారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అమ్మవారికి ధనార్చన పూజలు నిర్వహించి భక్తులకు నాణేలను ప్రసాదంగా అందజేస్తారు.

పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

రూ3.68 లక్షలు స్వాధీనం


పోలీసులు స్వాధీన పరుచుకున్న నగదు, సెల్‌ఫోన్లు

మట్టెవాడ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): వరంగల్ కొత్తవాడ ప్రాంతంలో మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం సాయంత్రం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 13 మంది వద్ద రూ.3.68లక్షల నగదు, 15 మొబైల్ ఫోన్లను స్వాధీన పరుచుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ ఎస్.రాజు తెలిపారు. నిందితులపై మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. నిందితుల్లో పలువురు వ్యాపారులు, ఒక బీఆర్‌ఎస్ నాయకుడు ఉన్నట్లు తెలిసింది.

బీఆర్‌ఎస్ నేత అనుమానాస్పద మృతి

- మొగిలిచర్ల సమీపంలో మృతదేహం
- పోలీస్ జాగిలాలతో అధికారుల దర్యాప్తు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే చల్లా


మృతిచెందిన రాజు


ఘటనా స్థలం వద్ద మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి, నాయకులు

గీసుగొండ, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో బీఆర్‌ఎస్ నాయకుడు మృతి చెందాడు. ఈ ఘటన 15వ డివిజన్ మొగిలిచర్ల సమీపంలో గల కంచెలో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. 16వ డివిజన్ గొర్రెకుంట గ్రామ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు ల్యాదెల్ల రాజు(లవ్‌రాజు)(45) శనివారం హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌లో పనిఉందని బయటకు ద్విచక్రవాహనంపై వెళ్లాడు. రాత్రివరకు ఇంటికిరాకపోవడంతో అతడి భార్య ప్రియాంక, కుటుంబీకులు రాజుకు ఫోన్‌చేసినా ఎత్తలేదు. దీంతో పలు చోట్ల అతడి ఆచూకీ ప్రయత్నించారు. అయితే ఆదివారం ఉదయం మొగిలిచర్ల సమీపంలోని కెనాల్ పక్కన గల కంచెలో రాజు మృతదేహం పడి ఉన్నది. దీంతో కుటుంబీకులు ఘటనా స్థలానికి చేరుకొని బోరున విలపించారు. కాగా, ఘటనాస్థలాన్ని చేరుకున్న సీఐ విశ్వేశ్వర్, ఎస్‌ఐ కుమార్, అనిల్‌కుమార్ పోలీసు జాగిలాలను, క్లూస్ టీంను హుటాహుటిన రప్పించి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. మృతుడి ఫోన్‌కు వచ్చిన కాల్ డాటా, లోకేషన్‌లు, క్లూస్‌టీం, పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా సమగ్ర విచారణ జరిపి మృతికి కారణాలను వెల్లడిస్తామని సీఐ తెలిపారు. మృతుడి భార్య ప్రియాంక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు.

మృతిపై అనుమానాలు

బీఆర్‌ఎస్ నాయకుడు రాజు మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాజు అటువైపు ఎందుకు వెళ్లారు..? అక్కడ ఏమి జరిగింది..? వాహనం కూడా వెళ్లలేని ప్రదేశంలోకి ఒక్కడే వెళ్లారా..? అతడితో ఇంకెవరైనా వెళ్లారా..? అనే అనుమానాలు వ్యక్తవుతున్నాయి. మృతుడి శరీరంపై ఎటువంటి గాయాలు లేకపోయినప్పటికీ గొంతుభాగంలో కొంత కమిలి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే కొన్నేళ్ల కిందట గుండెకు స్టంట్ పడిన రాజుకు హార్ట్‌స్ట్రోక్ వచ్చి ఉంటుందా? అని అనుమానిస్తున్నారు. వాహనంపై నుంచి వెళుతుంటే హార్ట్‌స్ట్రోక్‌తో పడిపోతే వాహనం సెంటర్ స్టాండ్ ఎలా వేసి ఉంటుందని పలు అనుమానాలు వ్యక్తవుతున్నాయి. దీనిపై పోలీసులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

ఘటన స్థలాన్ని పరిశీలించిన చల్లా

ఘటన స్థలాన్ని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాటు మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, డీసీసీబీ డైరెక్టర్ రమేష్, నాయకులు సుంకరి శివకుమార్, గోలి రాజయ్య చేరుకొని పరిశీలించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రాజు మృతిపై సీఐ విశ్వేశ్వర్‌తో ధర్మారెడ్డి మాట్లాడి సంఘటన వివరాలు తెలుసుకున్నారు.

కోటను సందర్శించిన విద్యాశాఖ డైరెక్టర్


నవీన్ నికోలస్‌కు స్వాగతం పలుకుతున్న డీఈవో

వరంగల్ ఎడ్యుకేషన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ వరంగల్‌లోని పలు ప్రాంతాలను సందర్శించారు. నికోలస్ తన కుటుంబ సభ్యులతో కలిసి వ్యక్తిగతంగా కరుణాపురంలోని చర్చితో పాటు నగరంలోని పలు చారిత్రక ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఖిలావరంగల్ కోటలో వరంగల్ డీఈవో బి. రంగయ్యనాయుడు, ఏఎంవో సుజన్ తేజ, హనుమకొండ ఎఫ్ఏవో మధుసూదన్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

గ్రూప్-2 ర్యాంకర్‌కు సన్మానం

ఖిలావరంగల్,అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): గ్రూప్-2లో రాష్ట్రస్థాయి 98వ ర్యాంక్ సాధించి రాష్ట్ర సచివాలయంలో జీడీఏ డిపార్టుమెంట్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా నియమితులైన తౌటం అరుణ్‌ను వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు కుసుమ సతీష్ ఘనంగా సన్మానించారు. ఆదివారం శివనగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి శాలువా కప్పి అభినందించారు.

ఈడబ్ల్యూఎస్‌పై దుష్ప్రచారాన్ని ఆపాలి

- ఓసీ కమిషన్ ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించాలి
- సామాజిక సంఘాల జాతీయ అధ్యక్షుడు రామారావు


వేదికపై అభివాదం చేస్తున్న ఓసీ సంఘాల నాయకులు

శంభునిపేట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): అగ్రవర్ణాల్లోని పేదల కోసం పోరాడి సాధించుకున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌పై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు సూచించారు. జాతీయ, రాష్ట్రస్థాయిలో ఈడబ్ల్యూఎస్ కమిషన్ ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌తో ఉమ్మడి వరంగల్ ఓసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. ఓసీ సంఘాల రాష్ట్ర కన్వీనర్ గోగు జైపాల్‌రెడ్డి అధ్యక్షతన రంగశాయిపేట బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన ఈ సమావేశానికి బ్రాహ్మణ, వెలమ, రెడ్డి, క్షత్రియ, కమ్మ, ఆర్యవైశ్య, మార్వాడి సామాజిక వర్గాల నాయకులు హాజరయ్యారు. పోలాడి రామారావు, బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగు ఉపేం ద్ర శర్మ, గోగు జైపాల్‌రెడ్డి, నడివెళ్ళి వెంకటేశ్వర్‌రావు జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి జరిగిన పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం అగ్ర వర్ణాల పేదలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను కల్పించిందన్నారు. అయితే ఇందులో లోపాలు ఉన్నాయని, వెంటనే ఈడబ్ల్యూఎస్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

గోగు జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ఓసీల్లో ఉన్న రెడ్లు కర్ణాటకలో బీసీల్లో ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా ఈ తరం పోరాటం చేయకపోతే రెండు తరాల తరువాత వారు భారతదేశంలో తమకు అవకాశాలు లేకుండా చేశారని మనల్ని విమర్శిస్తారని అన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నడివెల్లి వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ... ఓసీలు ఏ కులానికి, మతానికి వ్యతిరేకం కాదన్నారు. విద్య, ఉపాధి, రాజకీయాలలో ఈబీఎస్ రిజర్వేషన్‌లను సరిగ్గా వినియోగించుకోవటం లేదన్నారు. ఓసీ పేదలంతా ప్రతీ సంవత్సరం విధిగా ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు.

జనాభా దామాషా ప్రకారం 20 శాతం రిజర్వేషన్ల కోసం ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. లక్ష మందితో వరంగల్‌లోనే ఓసీ సింహగర్జన సభను నిర్వహించి ఓసీల బలాన్ని ప్రభుత్వానికి చూపెడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ సంఘాల సమాఖ్య అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ, రెడ్డి సంఘాల రాష్ట్ర కన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నర్సింహారెడ్డి, వైశ్య సంఘాల నేతలు దుబ్బ శ్రీనివాస్, తోట సురేష్, వంగ అశోక్, మాధవ్ శంకర్, వెలమ సంఘం నాయకులు ఎన్.వెంకటేశ్వర్‌రావు, పాపారావు, కమ్మ, మార్వాడీ సంఘాల నాయకులు రాయపాటి వెంకటేశ్వర్ రావు, మండడి వేణుగోపాల్, రాష్ట్ర ఓసీ జేఏసీ మహిళా అధ్యక్షురాలు కంకనాల సరోజన, జాతీయ సలహాదారు రావుల నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నరకాసుర వధ దృశ్యాలు


చిన్నారుల నృత్య ప్రదర్శన


మాట్లాడుతున్న మేయర్ సుధారాణి


బాణసంచా వెలుగులు


వేడుకలకు హాజరైన నగర ప్రజలు


దహనమవుతున్న నరకాసురుడు

ఆంధ్రజ్యోతి ★★
ANDHRAJYOTHY
7
గ్రేటర్ వరంగల్
సోమవారం 20 అక్టోబరు 2025

చెడుపై విజయమే నరకాసుర వధ

- మేయర్ గుండు సుధారాణి.. ●వైభవంగా వేడుక
- జనసంద్రమైన ఉర్సు గుట్ట కుడా ప్రాంగణం
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు, బాణసంచా విన్యాసాలు



ఉర్సు మైదానంలో బాణాసంచా వెలుగుల్లో దహనమవుతున్న నరకాసురుడు

కరీమాబాద్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకయే నరకాసుర సంహారమని అని మేయర్ గుండు సుధారాణి అన్నారు. ఆదివారం నగరంలోని ఉర్సు గుట్ట కుడా మైదానంలో నరకాసుర వధ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు వైభవంగా కొనసాగాయి. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానిక ముఖ్య అతిథులుగా మేయర్ గుండు సుధారాణి, భద్రకాళి ఆలయ ప్రధాన అర్చకుడు శేషు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. భారతదేశంలో ప్రతీ పండుగకు ఓ పురాణం ఉంటుందని, పండుగలకు తెలంగాణ ప్రాంతం ప్రత్యేకతను సంతరించుకుందని అన్నారు. పోరాట పటిమ గల దేవీ సత్యభామ స్త్రీలకు ఆదర్శమన్నారు. భద్రకాళి శేషు మాట్లాడుతూ.. మనలోని అవలక్షణాలను త్యజిస్తేనే లక్ష్యం సిద్ధిస్తుందని అన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా సనాతన ధర్మం పరిఢవిల్లుతుందని, సనాతన ధర్మాన్ని కాపాడటంలో ఎన్ని అవరోధాలు అడ్డ వచ్చిన తుదకు ధర్మానిదే విజయమని అన్నారు. ప్రతి ఒక్కరూ ధర్మమార్గాన్ని అనుసరించాలని అన్నారు. అప్పుడే లోకకల్యాణం జరుగుతుందన్నారు. అనంతరం మేయర్ గుండు సుధారాణి చేతుల మీదుగా రిమోట్‌తో నరకాసుర వధను ప్రారంభించారు. అంతకు ముందు వేడుకల్లో భాగంగా సాయంత్రం 6 గంటలకు శ్రీ కృష్ణ సత్యభామ వేషాధారణలో కళాకారులను ఊరేగింపుగా వేదికకు తీసుకొచ్చారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. వేలాదిగా తరలివచ్చిన ప్రజలతో ఉర్సు గుట్ట కుడా మైదానం కిక్కిరిసిపోయింది. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. నరకాసుర వధ ఘట్టం, ప్రత్యేక బాణాసంచా వెలుగులు ప్రజలను ఆకట్టుకున్నాయి. వేడుకల నిర్వహణకు సహకరించిన దాతలను ముఖ్య అతిథులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు పోషా పద్మస్వామి, భోగి సువర్ణ సురేష్, పల్లం పద్మ, నరకాసుర వధ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



తళుకులీననున్న దివ్వెల సవ్వడి

నేడు దీపాల పండుగ

8



డీసీసీ ఎన్నికల పరిశీలకుడిని కలిసిన నాయకులు

చెన్నారావుపేట, అక్టోబరు 19(ఆక్టోబరు): వరంగల్ జిల్లా డీసీసీ ఎన్నికల పరిశీకుడు నవజ్యోతి పట్నానాయక్‌ను ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించారు. శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్, తప్పెట అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల పరిశీలకుడిని కలిసిన నాయకులు

బీఆర్‌ఎస్ నేత అనుమానాస్పద మృతి

- మొగిలిచర్ల సమీపంలో మృతదేహం లభ్యం
- పోలీసు జాగిలాలతో పోలీసుల దర్యాప్తు
- ఘటన స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే చల్లా




ఘటనా స్థలంలో వద్ద మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి, రాజు మృతదేహం

గీసుగొండ, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో బీఆర్‌ఎస్ నాయకుడు మృతిచెందాడు. ఈ ఘటన 15వ డివిజన్ మొగిలిచర్ల సమీపంలో గల కంచెలో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. 16వ డివిజన్ గొర్రెకుంట గ్రామ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు ల్యాదెల్ల రాజు(లవ్‌రాజు)(45) శనివారం హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌లో పనిఉందని బయటకు ద్విచక్రవాహనంపై వెళ్లాడు. రాత్రివరకు ఇంటికిరాకపోవడంతో అతడి భార్య ప్రియాంక, కుటుంబీకులు రాజుకు ఫోన్‌చేసినా ఎత్తలేదు. దీంతో పలు చోట్ల అతడి ఆచూకీ ప్రయత్నించారు. అయితే ఆదివారం ఉదయం మొగిలిచర్ల సమీపంలోని కెనాల్ పక్కన గల కంచెలో రాజు మృతదేహం పడి ఉన్నది. దీంతో కుటుంబీకులు ఘటనా స్థలానికి చేరుకొని బోరున విలపించారు. కాగా, ఘటనాస్థలాన్ని చేరుకున్న సీఐ విశ్వేశ్వర్, ఎస్‌ఐ కుమార్, అనిల్‌కుమార్ పోలీసు జాగిలాలను, క్లూస్ టీంను హుటాహుటిన రప్పించి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. మృతుడి ఫోన్‌కు వచ్చిన కాల్ డాటా, లోకేషన్‌లు, క్లూస్‌టీం, పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా సమగ్ర విచారణ జరిపి మృతికి కారణాలను వెల్లడిస్తామని సీఐ తెలిపారు. మృతుడి భార్య ప్రియాంక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు.

మృతిపై అనుమానాలు

బీఆర్‌ఎస్ నాయకుడు రాజు మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాజు అటువైపు ఎందుకు వెళ్లారు..? అక్కడ ఏం జరిగింది..? వాహనం కూడా వెళ్లలేని ప్రదేశంలోకి ఒక్కడే వెళ్లారా..? అతడితో ఇంకెవరైనా వెళ్లారా..? అనే అనుమానాలు వ్యక్తవుతున్నాయి. మృతుడి శరీరంపై ఎటువంటి గాయాలు లేకపోయినప్పటికీ గొంతుభాగంలో కొంత కమిలి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే కొన్నేళ్ల కిందట గుండెకు స్టంట్ పడిన రాజుకు హార్ట్‌స్ట్రోక్ వచ్చి ఉంటుందా? అని అనుమానిస్తున్నారు. వాహనంపై నుంచి వెళుతుంటే హార్ట్‌స్ట్రోక్‌తో పడిపోతే వాహనం సెంటర్ స్టాండ్ ఎలా వేసి ఉంటుందని పలు అనుమానాలు వ్యక్తవుతున్నాయి. దీనిపై పోలీసులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

ఘటన స్థలాన్ని పరిశీలించిన చల్లా

ఘటన స్థలాన్ని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాటు మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, డీసీసీబీ డైరెక్టర్ రమేష్, నాయకులు సుంకరి శివకుమార్, గోలి రాజయ్యలు చేరుకొని పరిశీలించారు. మృతుడి కుటుంబాన్ని వారు పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రాజు మృతిపై సీఐ విశ్వేశ్వర్‌తో ధర్మారెడ్డి మాట్లాడి ఆరా తీశారు.

నోటికాడి బుక్క నేలపాలాయె..

- నర్సంపేట డివిజన్‌లో వర్షం
- వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన మొక్కజొన్నలు
- వరద నీటికి కొట్టుకుపోయిన వైనం
- కన్నీరు మున్నీరైన అన్నదాతలు



నర్సంపేట మార్కెట్‌లో వర్షానికి కొట్టుకుపోతున్న మొక్కజొన్నలు, చీపురుతో దగ్గరకు చేస్తున్న మహిళా రైతులు

నర్సంపేట, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): అకాల వర్షం అన్నదాతలను నట్టేట ముంచింది.. పంట నూర్పి, కోత కోసి మార్కెట్‌కు తీసుకొచ్చి అమ్ముకునే దశలో నోటికాడి బుక్క నేల పాలైనట్లుగా వర్షపు నీటిలో మొక్కజొన్న పంట కొట్టుకుపోతుంటే ఆ రైతుల వేదన అంతా ఇంకా కాదు. నర్సంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఆదివారం మధ్యాహ్నం 2.30గంటల ప్రాంతంలో కురిసిన అకాల భారీ వర్షానికి రైతులు ఆరబోసుకున్న మొక్కజొన్నలు తడిసిముద్దయ్యాయి. కొంత మంది రైతుల మొక్కజొన్నలు వర్షపు నీటిలో కొట్టుకుపోయాయి. ఉదయం ఎండ ఉండడంతో రైతులు మార్కెట్ ఆవరణలో మక్కలను ఆరబోసుకున్నారు. అకస్మాత్తుగా గాలిదుమారంతో కూడిన వర్షం కురవడంతో అన్నదాతలు అయోమయానికి గురయ్యారు. దీంతో మార్కెట్‌లో ఆరబోసుకున్న మక్కలు తడిసిపోయాయి. చాలామంది రైతుల మక్కలు నీటిలో కొట్టుకు పోవడంతో తలలు పట్టుకున్నారు. టార్పాలిన్ కవర్లు కప్పే ప్రయత్నం చేసినా వరద నీటిలో పంట కొట్టుకుపోయింది. కొట్టుకుపోతున్న మక్కలను రాశులుగా చేసేందుకు, మక్కల వద్ద నిలిచిన నీటిని తొలగించేందుకు. రైతులు నానా పాట్లు పడ్డారు. కొద్ది రోజుల కిందట మార్కెట్‌కు తీసుకువచ్చిన మొక్కజొన్నలను ఉదయం ఆరబోసుకొని రాత్రివేళ రాశులుగా చేసుకొని వాటిపై కవర్లు కప్పుకోవడానికి నానా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మార్కెట్‌లో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం, వ్యాపారులపై ఆధారపడడంతో ఈ ఇబ్బందులు తలెత్తుతున్నాయని రైతులు వాపోతున్నారు.

వెంట నే కొనుగోలు కేంద్రం ఏర్పా టు చేసి మక్క రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.



తడిసిన మక్కలను సంచుల్లోకి ఎత్తుతున్న మహిళా రైతు

గొర్రెల కాపరుల సమస్యలు పరిష్కరించడంలో విఫలం

నర్సంపేట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): గొర్రెల కాపరుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకం దార్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాడబోయిన లింగయ్య విమర్శించారు. పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఆదివారం సంఘం గౌరవ అధ్యక్షుడు మల్లయ్య అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమసంఘం పోరాటాల ఫలితంగా గొ ర్రెలు, మేకలకు సంవత్సరానికి మూడు పర్యాయాలు నట్టల మందులను పంపిణీ జరిగిందన్నారు.గత రెండేళ్ళుగా నట్టల మందుపంపిణీ చేయకుండా ప్రభు త్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. వెటర్నరీ ఆస్పత్రుల్లో సరైన సిబ్బందిలేక మూగజీవాలకు వైద్యం అందక చనిపో తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఎన్ఎల్ఎం స్కీంను ఎలాంటి షరతులు విధించకుండా లబ్ధి చేకూర్చాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం గొల్లకురుమలు, వృత్తిదారులు ఉద్యమించాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధూకర్, జక్కుల మల్లేష్, రాజుల పాటి సూరయ్య, జక్కరవి, పేర్ల రాజ్‌కుమార్, నాంచారి కుమారస్వామి, బుసరాజు, వెంకన్న, బోయిన నాగరా జు, గజి కుమార్, గాదం సమ్మయ్య, నానబోయిన కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గొర్రెలు, మేకల పెంపకం దార్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాడబోయిన లింగయ్య

నేడు దీపావళి

- ఉదయం హారతులు, సాయంత్రం ధనలక్ష్మి పూజలు
- రేపు గౌరీ కేదారీశ్వర వ్రతాలు

వరంగల్ కల్చరల్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): అజ్ఞానపు చీకట్లను పారద్రోలి జ్ఞాన జ్యోతులు వెలిగించే దేదీప్యమానమైన దివ్యకాంతుల పర్వదినం దీపావళి. ఈ వేడుకలను సోమవారం జిల్లా వ్యాప్తంగా అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. యేటా అశ్వయుజ మాసం కృష్ణపక్షం అమావాస్య రోజున దివ్వెల పండుగ జరుపుకోవడం ఆనవాయితీ. అమావాస్య తిథి సాయంత్రం సంధ్యావేళలో దీపాలు వెలిగించి ధనలక్ష్మి పూజలను ఆచరించుకుంటారు. ఈ రోజు భోగి స్నానాలు ఆచరించి సూర్యోదయానికి ముందే హారతులు పడుతారు. కొత్త అల్లుళ్లకు కట్న కానుకలు పెడతారు. సాయంత్రం ధనలక్ష్మి పూజలను నిర్వహిస్తారు. పండుగ సందర్భంగా మిఠాయి, నూతన వస్త్రాలు, బాణసంచా అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. వరంగల్ చౌరస్తా, స్టేషన్ రోడ్డు, బట్టల బజార్, జేపీఎన్‌రోడ్డు, కాశిబుగ్గ, అండర్ బ్రిడ్జి ప్రాంతాల్లో పూల అమ్మకాలు ఊపందుకున్నాయి.

- రేపు కేదారీశ్వర వ్రతాలు..

జిల్లావ్యాప్తంగా మంగళవారం రోజున కేదారీశ్వర వ్రతాలను నిర్వహించుకుంటారు. యేటా అశ్వయుజ మాసం అమావాస్య రోజున ఈ వ్రతాలను ఆచరించుకొని మరునాడు నోమును కదిలిస్తారు. నోములకు ఉపయోగించే బంతి పూలు, వ్రతం సామానులు, కిరాణం సామానుల అమ్మకాలతో చౌరస్తా ప్రాంతం కిటకిటలాడుతోంది.

- భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు..

దీపావళి సందర్భంగా భద్రకాళి అమ్మవారి దేవాలయంలో సోమవారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అమ్మవారికి ధనార్చన పూజలు నిర్వహించి భక్తులకు నాణేలను ప్రసాదంగా అందజేస్తారు.

ఘనంగా భోగి ఉత్సవాలు

వర్ధన్నపేట రూరల్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి) : దీపావళి పండుగను పురస్కరించుకుని ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల్లో భోగి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం నివాస గృహల ఎదుట దీపాలు వెలిగించారు. నేడు సోమవారం మధ్యాహ్నం తర్వాత అమావాస్య రానుం డడంతో కొంతమంది కేదారేశ్వర నోముల వ్రతాలు ఆచరించనున్నారు. మరికొందరు మంగళవారం చేసుకుని బుధవారం నోములు ఎత్తుకునేందుకు సన్నద్ధమవుతున్నారు. దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలి

ఖానాపురం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నిక లు ఎప్పుడు వచ్చిన బీఆర్‌ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని మాజీ ఏఎంసీ చైర్మన్, బీఆర్‌ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం పాకాలలో అశోక్‌నగర్ గ్రామ బీఆర్‌ఎస్ పార్టీ సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బత్తిని శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలను ఎదుర్కొనే దమ్ములేక బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుమీద డ్రామాలాడుతున్నదని అన్నారు. ఇప్పటికిప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడారావన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి ఉన్న వ్యతిరేకతకు ప్రభుత్వం భయపడిపోతున్నదని అన్నారు. ప్రజలు బీఆర్‌ఎస్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. కుంటు పడిన అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమవతుందని అన్నారు. బీఆర్ ఎస్ శ్రేణులు మనస్పర్థలు వీడి కలిసి కట్టుగా పనిచేస్తే వంద శాతం విజయం సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మీ వెంకటనర్సయ్య, గ్రామపార్టీ అధ్యక్షుడు ముచ్చా యాదగిరిరావు, రామసహాయం ఉపేందర్‌రెడ్డి, బండి వెంకన్న,ఇర్కు దేవేందర్‌రావు, నరేందర్ పాల్గొన్నారు.



పాకాలలో మాట్లాడతున్న మాజీ ఏఎంసీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్

బంద్ విజయవంతంపై హర్షం

ఖానాపురం, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లన సాధన కోసం శనివారం చేపట్టిన బంద్ మండలవ్యాప్తంగా విజయవంతం అవడంపై బీసీ జేఏసీ మండల కన్వీనర్ బందారపు శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేసారు. ఈ మేరకు ఆయన ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ బంద్‌కు వ్యాపార వాణిజ్య సంస్థలతో పాటు ప్రవేట్ విద్యాసంస్థలు ,కార్మిక, ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీలంతా ఐక్యం కావడం సంతోషకరమన్నారు

గుర్తు తెలియని శవం లభ్యం

పర్వతగిరి, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి) : ఎస్సారెస్పీ కాలువలో గుర్తు తెలియని శవం లభ్యమైన సంఘటన మండలంలోని ఏనుగల్లు గ్రామ శివారులో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనంప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్సారెస్పీ కాలువలో గుర్తు తెలియని శవం కొట్టుకురావడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పర్వతగిరి ఎస్‌ఐ ప్రవీణ్ సంఘటన స్థలానికి చేరుకుని శవాన్ని బయటకు తీశారు. గుర్తు తెలియని శవం కావడంతో పోలీసులు విచారణ చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డికి ఎమ్మెల్యే పరామర్శ

నెక్కొండ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : నర్సంపేట టీసీసీసీ భ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి తాతమ్మ సుశీలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా రంజిత్‌రెడ్డి కుటుంబ సభ్యులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం నెక్కొండలో పరామర్శించారు. సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలు నివాళ్లులర్పించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌లు రావుల హరిష్‌రెడ్డి, పాల్వాయి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షకార్యదర్శులు బక్కి అశోక్, కుసుమ చెన్నకేశవులు, డీసీసీ ప్రధానకార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్యా తిరుమల్, శ్రీనివాస్, నర్సంపేట కోర్టు ఏపీజీ బండి శివకుమార్, ఓబీసీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాచకొండ రఘు, నాయకులు సింగులాల్, కేవీ.సుబ్బారెడ్డి, రావల మైపాల్‌రెడ్డి, రావుల తిరుపతిరెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్‌రావు, చల్లా పాపిరెడ్డి, మెర్గు విజయ్‌గౌడ్, సింగం ప్రశాంత్, షేక్ షబ్బీర్, ఎండీ అన్వర్, అనుముల శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నెక్కొండలో రంజిత్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

పాకాలలో పర్యాటకుల సందడి



పాకాల సరస్సులో స్పీడు బోటులో విహరిస్తున్న పర్యాటకులు

ఖానాపురం, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని పర్యాటక ప్రదేశమైన పాకాలలో ఆదివారం సెలవుదినం కావడంతో పర్యాటకులు సందడి చేశారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన పర్యాటకులు పాకాల కట్ట, తూములు, ఔషదమొక్కల పార్కులో కలియతిరిగారు. కొందరు పర్యాటకులు సరస్సులో బోటు షికారు చేస్తూ ఉల్లాసంగా గడిపారు. ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ ఆనందంగా గడిపారు. కొంతమంది వన భోజనాలు చేశారు. సందడిగా గడిపారు.

బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని పత్రినాయక్‌తండా గ్రామ మాజీ సర్పంచ్ జాటోతు స్వామినాయక్ తల్లి సుక్కమ్మ(70) అనే వృద్ధురాలు ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మృత దేహంపై పూలమాల వేసి నివాలర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్, మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర అశోక్, కిసాన్ సెల్ అధ్యక్షుడు కడుద్దూరి సంపత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బండి బాలరాజు, ఉరగొండ లింగస్వామి, మురహరి శంకర్, లింగమూర్తి దామోదర్, రఘు తదితరులు పాల్గొన్నారు.



సుక్కమ్మ మృత దేహంపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు